తెలంగాణను ఆగం కానివ్వొద్దు

- కాపాడుకునేందుకు గులాబీ కండువానే శ్రీరామరక్ష
- పేదలకు 'ఆత్మీయ భరోసా' అందకుండా కాంగ్రెస్ మోసం
- భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే ఎగిరేది గులాబీ జెండానే..
- బీఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

భద్రాచలం రామాలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుతున్న శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన అర్చకులు

భద్రాచలం, ఏప్రిల్ 21: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ.. కాంగ్రెస్ చేతిలో ఆగమవుతుంటే బీఆర్ఎస్ శ్రేణులు, ఉద్యమకారులు చూస్తూ ఊరుకోవద్దని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఆగమవుతున్న రాష్ర్టాన్ని కాపాడుకునేందుకు గులాబీ కండువానే శ్రీరామరక్ష అవుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కాంగ్రెస్ మరింత ఆగం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. మోసపోతే గోస మిగులుతుందంటూ గతంలో కేసీఆర్ పదే పదే చెప్పారని గుర్తుచేశారు. మోసం కాంగ్రెస్ నైజమని అన్నారు. భద్రాద్రి జిల్లాలో సోమవారం పర్యటించిన కవిత.. ఇక్కడి హరిత టూరిజం హోటల్‌లో భద్రాచలం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావును ఇక్కడి ఓటర్లు గెలిపిస్తే.. ఆయన కాంగ్రెస్‌లో చేరి ద్రోహిగా మారారని విమర్శించారు. భద్రాద్రిలో ఉప ఎన్నిక వస్తే ఎగిరేది గులాబీ జెండాయేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వెంట నడిచిన వారి శ్రమ వృథాగా పోదని భరోసా ఇచ్చారు.

అప్పులపై అబద్ధాలు..

ప్రశ్నిస్తే బుకాయింపులు..

రైతులకు, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కారు మోసం చేసిందని కవిత విమర్శించారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విపరీతమైన అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. లెక్కలు అడిగితే చెప్పబోమనడమేంటని అన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ము కాబట్టి ప్రజలకు మంచి చేసినా, చెడు చేసినా ఆ లెక్కలను ప్రభుత్వం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వస్తే కరువొచ్చినట్టేనని మరోసారి రుజువైందని అన్నారు. రూ.1.60 లక్షల కోట్లకు పైగా అప్పు తెచ్చి ఏం చేశారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బుకాయిస్తున్నదని మండిపడ్డారు. రూ.40 వేల కోట్ల విలువైన భూములను రూ.10 వేల కోట్లకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. అయితే ఆ రూ.10 వేల కోట్లతో రైతుభరోసా ఇచ్చామని, రుణమాఫీ చేశామని మంత్రులు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మాత్రం ఆనాడు ఖమ్మం ఉమ్మడి జిల్లాకు సీతారామ ప్రాజెక్టును తెచ్చి లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందేలా చేశారని గుర్తుచేశారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, వనమా వెంకటేశ్వరరావు, బానోతు చంద్రావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు కదం తొక్కాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 21 : రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు కదం తొక్కాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలం నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలోని జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకులు జై తెలంగాణ.. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.. మళ్లీ కాబోయే సీఎం కేసీఆర్ అని నినాదాలు చేస్తుండటంతో ఎమ్మెల్సీ కవిత సైతం వారితో నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

వడదెబ్బతో ఏడుగురి మృతి

నమస్తే న్యూస్‌నెట్‌వర్క్, ఏప్రిల్ 21 : ఎండలు మండిపోతుండటంతో వడదెబ్బతో జనం పిట్టల్లా రాలిపోతున్నారు. సోమవారం ఒక్కరోజే రాష్ట్రంలో ఏడుగురు మృత్యువాతపడ్డారు. నిర్మల్ పట్టణంలోని కురన్నపేట్ కాలనీకి చెందిన నిగులపు శంకర్ (48), నిగులపు రాజు (42), ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్‌కు చెందిన చౌహాన్ కేశవ్ (60) వడదెబ్బతో మరణించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెంలోని కొనుగోలు కేంద్రంలో రైతు ప్రేమలత (58), వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో గీసగోని శ్రీదేవి (36), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గొల్లపల్లిలో ఉడిగె ఐలమ్మ (54), నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండంలో లావుడ్య లక్ష్మి(55) వడదెబ్బ బారినపడి మృతిచెందారు.

ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ

కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ హైకోర్టులో పనిచేస్తున్న ఇద్దరు న్యాయమూర్తులను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. జస్టిస్ పెరుగు శ్రీసుధను కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్‌కే సురేందర్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని సూచించింది. ఇదే విధంగా ఏపీ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ కే మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ హేమంత్ చందన్‌గౌడర్‌ను మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ కృష్ణన్ నటరాజన్‌ను కేరళకు, జస్టిస్ దీక్షిత్ కృష్ణ శ్రీపద్‌ను ఒడిశాకు, జస్టిస్ ఎన్ శ్రీనివాసన్ సంజయ్‌గౌడను గుజరాత్‌కు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టు నుంచి ఇద్దరు జడ్జీలు రిలీవ్ అయితే మిగిలిన న్యాయమూర్తుల సంఖ్య 28కి తగ్గుతుంది.

దిగొచ్చిన ఉల్లి ధరలు

- కిలో రూ.15 నుంచి రూ20 చొప్పున విక్రయాలు
- నెలాఖరుకు మరింత తగ్గుముఖం : మార్కెటింగ్ వర్గాలు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): నిన్నటిమొన్నటి మార్కెట్లలో కిలో రూ.50 పలికిన ఉల్లి ధర క్రమంగా తగ్గుముఖం పడుతున్నది. గతనెలలో హోల్‌సేల్ మార్కెట్లో కిలో ఉల్లిగడ్డలు రూ.40 నుంచి రూ.50 వరకు విక్రయాలు జరిగాయి. యాసంగి కొత్తపంట మార్కెట్లకు వస్తుండటంతో ధరలు తగ్గుతున్నాయి. ప్రస్తుతం కిలో ఉల్లిగడ్డ రూ.15 నుంచి రూ.20 వరకు విక్రయాలు జరుపుతున్నారు. ఈనెలాఖరుకు ధరలు మరింత తగ్గే అవకాశం ఉన్నదని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. నగరంలోని హోల్‌సేల్ మార్కెట్లకు రోజుకు 15వేల నుంచి 18వేల క్వింటాళ్లు ఉల్లిగడ్డలు వస్తున్నట్టు మార్కెటింగ్ అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు ఉల్లిపై 20% ఎక్స్‌పోర్ట్ ట్యాక్స్ ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీని కారణంగానూ ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టాయని అధికారులు తెలుపుతున్నారు.

హోంగార్డుల కోసం చట్ట సవరణ చేయండి

కేంద్ర హోంశాఖ సహాయమంత్రికి హోంగార్డుల వినతి

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ) : దేశంలో పనిచేస్తున్న హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హోంగార్డులు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో నిలిపివేసిన కారుణ్య నియామకాలను అమలు చేసేలా సీఎంకు సిఫారసు చేయాలని కోరారు. హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్, కమిటీ సభ్యులు కిరణ్, పవన్, మరణించిన హోంగార్డ్ కుటుంబసభ్యులు నాగరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూప్‌తో విక్రయం
- నిందితుల నుంచి అమెరికన్, కెనడియన్ డాలర్లు స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో నిషేధిత ఈ-సిగరెట్లు (వేప్‌లు) అక్రమంగా విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీన్యాబ్) టీం, స్థానిక పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో యువత, విద్యార్థులే లక్ష్యంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇందుకోసం ఎస్ఐడీ అనే పేరుతో ఒక ప్రత్యేక వాట్సప్ గ్రూప్‌ను నిర్వహిస్తున్నట్టు ప్రాథమిక విచారణలో తేల్చారు. సుమారు 500 మందికి వీరు ఈ నిషేధిత ఉత్పత్తులను సరఫరా చేస్తున్నారని అధికారులు గుర్తించారు. నిందితులు హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రాంతానికి చెందిన అన్నదమ్ములు. వీరికి ఢిల్లీకి చెందిన అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు ప్రధాన సరఫరాదారులుగా వ్యవహరిస్తున్నట్టు దర్యాప్తులో తేల్చారు. అంతర్రాష్ట్ర నెట్ వర్క్ ద్వారా ఈ నిషేధిత ఉత్పత్తులను నగరానికి తెప్పించి ఇక్కడ విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ. 25 లక్షల విలువైన ఈ-సిగరెట్లు, వేపింగ్ పరికరాలు, వాటికి సంబంధించిన లిక్విడ్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు, విదేశీ కరెన్సీని సీజ్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రాజ్ కసిరెడ్డి అరెస్ట్

ఏపీ లిక్కర్ స్కామ్‌లో పట్టుకున్న సిట్ అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డిని ఏపీ సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్ నుంచి సోమవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయనను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రాజ్ కసిరెడ్డిని విజయవాడకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు హాజరు కావాలని ఏపీ హైకోర్టు ఇప్పటికే రాజ్ కసిరెడ్డిని ఆదేశించింది. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని గతంలో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు.. రాజ్ కసిరెడ్డి విజ్ఞప్తికి సమ్మతించలేదు. తదుపరి విచారణను వారం రోజులపాటు వాయిదా వేసింది.

సాగు, తాగు కోసం దేవాదుల నీళ్లివ్వాలి

- కృష్ణా జలాల్లో ఏపీ అక్రమ నీటి తరలింపును నిరోధించాలి
- సదస్సులో తెలంగాణ వికాస సమితి తీర్మానం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21: 'దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చెరువులు, చెక్ డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నీటితో నింపి తాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి. కృష్ణా నదీ జలాల్లో ఏపీ అక్రమ నీటి తరలింపును తెలంగాణ ప్రభుత్వం నిరోధించాలి' అని తెలంగాణ వికాస సమితి తీర్మానించింది. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం సాయంత్రం 'తెలంగాణ రాష్ట్ర ప్రగతి గతం – వర్తమానం– భవిష్యత్తు' అనే అంశంపై జరిగిన సదస్సులో తీర్మానించారు. విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకంలో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, తెలంగాణ సంస్థలకు ప్రాంతేతరుల పేర్లు పెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని తీర్మానం చేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారాంరావు, సీనియర్ జర్నలిస్టు పరాంకుశం వేణుగోపాలస్వామి, తెలంగాణ వికాస సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ ప్రసంగించారు.

యువకుడిని బలిగొన్న 'పెయిన్‌కిల్లర్'!

- మత్తు కోసం తీసుకున్న ముగ్గురు యువకులు
- మరో ఇద్దరు దవాఖానలో చేరిక
- బాలాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి ఘటన

పహాడి షరీఫ్, ఏప్రిల్ 21: మత్తు పదార్థాలకు బానిసలవుతూ కొందరు యువకులు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే మత్తు కోసం అతిగా పెయిన్‌కిల్లర్ తీసుకోవడంతో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు దవాఖానలో చికిత్స పొందుతున్న సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వివరాల ప్రకారం.. సుల్తాన్‌పూర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్‌నాసర్ (17) ఎంఎస్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అదే ప్రాంతానికి చెందిన షాబాజ్ (22), మరో 17ఏండ్ల మైనర్ యువకుడు ఇద్దరు నాసర్‌కు స్నేహితులు. ఇటీవల ఈ ముగ్గురు మత్తు మందులకు అలవాటుపడ్డారు. షాహీన్‌నగర్‌కు చెందిన సాహిల్ (22) ఓ మెడికల్ దుకాణం నుంచి భారీగా పెయిన్‌కిల్లర్ ట్యాబ్‌లెట్లు హోల్‌సెల్ ధరలకు కొనుగోలుచేసి వాటిని యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నాడు. ఈక్రమంలోనే సాహిల్ టైడాల్ (పెయిన్‌కిల్లర్) ట్యాబ్‌లెట్లను ఈనెల 17న లిక్విడ్ రూపంలో ఈ ముగ్గురు యువకులకు ఇంజెక్షన్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత నాసర్‌తోపాటు షాబాజ్, మరో యువకుడు అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. వెంటనే సాహిల్ విషయాన్ని వారి కుటుంబసభ్యులకు తెలిపి.. స్థానిక దవాఖానకు తరలించాడు. నాసర్ పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఉస్మానియాలో చికిత్స పొందుతూ నాసర్ 19న మృతిచెందాడు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదికతో మత్తుపదార్థాల డోస్ ఎక్కువతోనే మృతి చెందినట్టు గుర్తించిన పోలీసులు కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో సోమవారం మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
ఎఎంబి సినిమాస్ ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

ప్రసాద్ - ఎన్.టీ.ఆర్.గార్డెన్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | సుధ - శాలిబండ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | స్క్రైమాల్ - సనత్‌నగర్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | ఎఎంఆర్ - మౌలాలి | జెపి ఎ/సి - చందానగర్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్ |

విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 6.00,9.15 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ - ఎన్.టీ.ఆర్.గార్డెన్స్ 1.55,6.30,11.15 PM | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 4.40PM | మీరజ్ - ఐడిపిఎల్ 2.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30, 8.05 PM | PVR PRISM మాల్-గచ్చిబౌలి 1.25PM | మీరజ్ - చందానగర్ 10.35PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.05PM | లులు మాల్ - కూకట్‌పల్లి 2.20PM | రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి 5.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 4.55PM | CCPL - మల్కాజ్‌గిరి 5.20PM | ఎఎంఆర్ - మౌలాలి 8.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 8.20PM | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.55PM | మంత్రామాల్ - అత్తాపూర్ 5.15PM | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 7.30PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15PM | టిఎన్ఆర్ - కొంపల్లి 5.00, 11.15 PM | సినీస్క్వేర్ - ఉప్పల్ 7.45PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.55PM | ఐనాక్స్-బంజారాహిల్స్ 2.30PM | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15 AM 4.15 PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.25,7.25 PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.50PM | అపర్ణ - నల్లగండ్ల 10.30PM
PVR ఐకాన్-హైటెక్ సిటీ 7.35PM | ఎం.పి.మాల్-కాచిగూడ 5.10PM | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 7.30PM
 | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.10PM | స్క్రైమాల్-సనత్‌నగర్ 7.30PM
 | అశోక - వై.జంక్షన్ 5.00PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.15PM
 | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 2.00PM | లక్ష్మీకళ-మూసాపేట 6.30PM

EMOTIONAL BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI విమల్ ఎ/సి - బాలానగర్ | MYTHRI మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | SVC యాదగిరి - సంతోష్‌నగర్ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | ఏషియన్ స్వప్న - కాటేదాన్
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ | అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ | మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | ఏషియన్ సెన్సేషన్ - ఖైరతాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్ | లక్ష్మీకళ 70 ఎ/సి - మూసాపేట్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | ఏషియన్ జ్యోతి - ఆర్.సి.పురం | వైజయంతి ఎ/సి - నాచారం | వివిఎల్‌యస్ శ్రీదేవి - చిలకలగూడ
సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | సాయిరంగ ఎ/సి - మియాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎఎంఆర్ - మౌలాలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR PRISM మాల్ - గచ్చిబౌలి | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎంక్యూబ్ - అత్తాపూర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | లులు మాల్ - కూకట్‌పల్లి | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | CCPL - మల్కాజ్‌గిరి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | సినీ స్క్వేర్ - ఉప్పల్ | ప్రసాద్ - ఎన్.టీ.ఆర్.గార్డెన్స్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | షా కాంప్లెక్స్ - చింతల్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | సుధ - శాలిబండ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి | స్క్రైమాల్ - సనత్‌నగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఏషియన్‌రాధిక - కాప్రా | సినీమార్ట్ - ఆర్.సి.పురం | జెపి ఎ/సి - చందానగర్

జెమిని 70 ఎంఎం ఎ/సి-వరంగల్ | ఉదయభాస్కర్ - భద్రాచలం | బాలాజీ 70 ఎ/సి- దమ్మపేట | రాఘవ 70 ఎ/సి- మిర్యాలగూడ | వెంకటేశ్వర - మంచిర్యాల | శ్రీదుర్గ 70 ఎ/సి- బోనకల్
వెంకట్రామ 70 ఎ/సి వరంగల్ | వెంకటేశ్వర 70 ఎ/సి-పాల్వంచ | వికెఎం 70 ఎ/సి- హుస్నాబాద్ | వెంకటేశ్వర- దేవరకొండ | SVC జెమినీ సినిమాస్- మంచిర్యాల | ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ | బాలాజీ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి | ఎవిడి వెంకటాద్రి- మహబూబ్‌నగర్ | విట్రోస్ సినీప్లెక్స్- మిర్యాలగూడ | వెంకట్రమణ- సిర్పూర్‌కాగజ్‌నగర్ | భవాని 70 ఎంఎం ఎ/సి- పరిగి
ఏషియన్ అశోక - హన్మకొండ | శాంతి 70 ఎంఎం ఎ/సి- మదిర | వెంకటేశ్వర- మహబూబ్‌నగర్ | విష్ణురామ్ సినిమాస్- కోదాడ | కమల 70 ఎంఎం ఎ/సి- బైంసా | వెంకటేశ్వర 70 ఎ/సి - చేవెళ్ల
లక్ష్మి - మహబూబాబాద్ | సీతారామ 70 ఎ/సి- మణుగూరు | శ్రీనివాస- వనపర్తి | తిరుమల మల్టీప్లెక్స్- సూర్యాపేట్ | నారాయణ 70 ఎ/సి- నిర్మల్ | మీరజ్ 70 ఎంఎం ఎ/సి- రాయచూర్
SVC కృష్ణ కళామందిర్ - జనగాం | జయశ్రీ 70 ఎ/సి- నర్సంపేట్ | పార్థశారథి- కల్వకుర్తి | అలంకార్ 70 ఎ/సి- సూర్యాపేట్ | ఏషియన్ రామకృష్ణ - బెల్లంపల్లి | చంద్రహాస్ 70 ఎ/సి- గంగావతి
కాకతీయ 70 ఎంఎం ఎ/సి- పరకాల | రఘుపిక్చర్ ప్యాలెస్ - చెర్ల | SVC వెంకటేశ్వర సినిమాస్- గద్వాల్ | వెంకటేశ్వర 70 ఎ/సి- నకిరేకల్ | ఏషియన్ సాయిదత్త - మెదక్ | శరణబసవేశ్వర- సిందనూరు
బాలాజీ ఎ/సి - ములుగు | శివ 70 ఎ/సి- కరీంనగర్ | పరమేశ్వర 70 ఎ/సి- షాద్‌నగర్ | అంజిరెడ్డి 70 ఎ/సి- చౌటుప్పల్ | శ్రీనివాస 70 ఎ/సి- సిద్దిపేట | అపర్ణ 70 ఎంఎం ఎ/సి- మాన్వి
ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్ | రాజేష్ - గోదావరిఖని | రాఘవేంద్ర 70 ఎ/సి- జడ్చర్ల | శ్రీనివాస 70 ఎ/సి- హుజూర్‌నగర్ | రుక్మిణి 70 ఎంఎం ఎ/సి- సంగారెడ్డి | భరత్ 70 ఎంఎం ఎ/సి- దేవ్‌దర్గ్
మోహన్ ఎ/సి - కేసముద్రం | నటరాజ్ 70 ఎంఎం ఎ/సి- సిరిసిల్ల | శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి- కొత్తకోట | ఎంఆర్ఆర్ సాయిరామ్- పోచంపల్లి | ఏషియన్ మోహన్ - జహీరాబాద్ | పద్మావతి 70 ఎంఎం ఎ/సి- కర్టగి
శాంతి 70 ఎ/సి - మరిపెడ | సంగీత 70 ఎంఎం ఎ/సి- పెద్దపల్లి | లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి | లక్ష్మీ టాకీస్ 70 ఎ/సి- మాల్ | యాదగిరి - గజ్వేల్ | సూర్యకళామందిర్- నెక్కొండ
భారతీయ ఎ/సి - వర్ధన్నపేట్ | లక్ష్మి 70 ఎంఎం ఎ/సి- మెట్‌పల్లి | వెంకటేశ్వర 70 ఎ/సి- పెబ్బేరు | వెంకటేశ్వర 70 ఎ/సి- వలిగొండ | ఏషియన్ మహేశ్వరి - సదాశివపేట్ | శివ 70 ఎంఎం ఎ/సి- కొప్పల్
వెంకటేశ్వర - ఏటూరునాగారం | కిన్నెర 70 ఎంఎం ఎ/సి- కోరుట్ల | మహేశ్వరి- నారాయణపేట్ | ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్- నిజామాబాద్ | శ్రీనివాస 70 ఎ/సి- దుబ్బాక | శ్రీసాయిడీలక్స్ - నర్సాపూర్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి | ప్రతిమ 70 ఎంఎం ఎ/సి- కరీంనగర్ | శ్రీరమణ 70 ఎ/సి- నాగర్‌కర్నూల్ | ప్రియా 35ఎంఎం ఎ/సి- కామారెడ్డి | శాంతామహల్ - తాండూర్ | శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- కడ్తాల్
కెపిఎస్ ఆదిత్య - ఖమ్మం | శ్రీనివాస 70 ఎ/సి- కరీంనగర్ | వెంకటేశ్వర- నల్గొండ | రామ్ ప్రతాప్- నాగిరెడ్డిపేట్ | ఏషియన్ శైలజ - వికారాబాద్ | రాఘవేంద్ర 70 ఎ/సి- జన్నారం
పరమేశ్వరి- కొత్తగూడెం | ప్యారడైజ్ సినిమాస్- కరీంనగర్ | సాయిబాలాజీ - నేలకొండపల్లి | నటరాజ్ డీలక్స్- ఆదిలాబాద్ | వెంకట్రామ - తల్లాడ | లక్ష్మీ 70 ఎ/సి- యాదగిరిగుట్ట
| ఎబిఆర్ 70 ఎ/సి- కరీంనగర్ |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

BLOCK BUSTER నేడే చూడండి

సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టీ.ఆర్.గార్డెన్స్ 12.30,2.35,8.10,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.40,1.40,7.55,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.25,7.30,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,4.20,7.25,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,5.25,7.35,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.20,1.20,4.10,7.25,10.30
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,1.15,7.15,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.40,1.45,7.50,10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,.7.35,10.40
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,1.25,7.25,10.30
లులు మాల్ - కూకట్‌పల్లి 11.30,2.40,8.10,11.20
CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,7.55,11.00
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.35,4.40,7.45,10.50
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విమల్ ఎ/సి - బాలానగర్ 11.30 AM 6.50 PM
ముక్తా సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.15 AM 6.15 PM
కోణ్మార్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సుధ ఎ/సి - శాలిబండ 11.00,2.05,8.05,11.10
టిఎన్ఆర్ - కొంపల్లి 10.30 10.30,1.35,4.40,7.45,10.50
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,1.45,5.10,7.45,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.15,4.20,7.40,10.40
ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,2.00,7.45,10.40
సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 11.00,2.10,4.00,7.35,10.40
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.10,1.25,4.30,7.25,10.30
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.10,1.25,4.30,7.25,10.30
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.10,1.25,4.30,7.25,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.00,5.00,8.00,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎఎంఆర్ - మౌలాలి 11.00,2.00,5.00,8.00,11.00
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.50,1.40,4.35,7.30,10.20
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.45,1.45,4.40,7.35,10.30
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,1.25,4.25,7.15,10.35
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ ఎ/సి - సూరారం 2.30, 9.30 PM
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
బిఆర్‌హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVC లక్ష్మీ/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00,9.00
సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.30 AM 6.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,4.40,7.35,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.457.50,10.55
ఏషియన్‌రాధిక - కాప్రా 10.35,1.45,4.40,7.40,10.40
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
టివోలి - సికింద్రాబాద్ 10.50,1.40,4.40,7.40,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.45, 9.40 PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.30,4.30,7.30,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.30.2.45,6.00,9.45
స్క్రైమాల్ - సనత్‌నగర్ 1.50, 9.45 PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,4.30,5.00,8.00
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.30,7.30,10.25
జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.25,4.25,7.20,10.20
జగదాంబ - ఘట్‌కేసర్ 2.30, 9.30 PM
శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
(హిందీ వెర్షన్)
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30